పలువురికి పరామర్శ

మాజీ సర్పంచ్ రాజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

నంగునూరు, జూలై 1: మండలంలోని రాజ్‌గోపాల్‌పేట మాజీ సర్పంచ్ రాజేందర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబ సభ్యులను సోమవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే పరామర్శించారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రాజ్‌గోపాల్‌పేట మాజీ సర్పంచ్ నీల రాజవ్వను పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు.

జగన్నాథ రథయాత్ర మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

సిద్దిపేట, జూలై1: సిద్దిపేట పట్టణంలో హరే కృష్ణ సత్సంగం ఆధ్వర్యంలో జూలై 14న నిర్వహించే జగన్నాథ రథయాత్ర మహోత్సవ పోస్టర్‌ను ఎమ్మెల్యే హరీశ్‌రావు సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. హరే కృష్ణ సత్సంగం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

సిద్దిపేట పట్టణంలోని పెద్దమ్మ దేవాలయం 15వ వార్షికోత్సవంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సోమవారం సాయంత్రం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్, పెద్దమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, పట్టణ ముదిరాజ్ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

పెద్దమ్మ దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొని పూజలు చేస్తున్న ఎమ్మెల్యే హరీశ్ రావు

చేర్యాల నుంచి 50వేల లింగాలు

చేర్యాల, జూలై 1 : కోటి మట్టి శివలింగాలతో కాశిలో కోటి శివలింగార్చన కార్యక్రమాన్ని నవంబర్ 4 నుంచి 13 వరకు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో పట్టణంలోని వైశ్యభవన్‌లో ఆర్యవైశ్య మహాసభ వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు ఏడు రోజుల నుంచి సోమవారం వరకు 13వేల లింగాలు తయారు చేశారు. 50వేల లింగాలు తయారు చేసిన అనంతరం పార్థివ లింగాలను కాశికి పంపించనున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాశిలోని సాంబ సదాశివ మహాదేవ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బ్రహ్మశ్రీ సద్గురు సామవేదం షణ్ముఖశర్మ చేతుల మీదుగా కాశి క్షేత్ర వైభవ ప్రవచన యజ్ఞం, శివ పదగానోత్సవం, కోటి లింగార్చన జరుగనుండడంతో చేర్యాల మహిళలు 50వేల లింగాలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటకు చెందిన మురంశెట్టి రాములు ఆధ్వర్యంలో పార్థివ లింగాలు తయారు చేస్తున్నట్లు తెలిపారు.

చేర్యాలలో పార్థివ లింగాలతో మహిళలు

రాజిరెడ్డి మృతి బాధాకరం

రాజిరెడ్డి చిత్ర పటానికి పులమాల వేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

రాయపోల్,జూలై1 : రాయపోల్ మాజీ సర్పంచ్ మౌనిక తాత, సీనియర్ నాయకుడు కాసుల రాజిరెడ్డి మృతి బాధాకరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో కాసుల రాజిరెడ్డి దశదిన కర్మ నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాజిరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన వెంట జడ్పీటీసీ యాదగిరి, ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వశర్మ, రాష్ట్ర నాయకుడు రాజిరెడ్డి,మండల నాయకులు మల్లాగౌడ్, లక్ష్మారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు మాల్లారెడ్డి, మురళిగౌడ్, చిన్నగౌడ్, న గేశ్,ఇస్తారి, మంతుని యదగిరి,రామచంద్రంగౌడ్, మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషిచేయాలి

కొండపాక(కుకునూరుపల్లి), జూలై 1 : గ్రామాల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ మంచాల అనసూయాకనకరాములు అన్నారు. సోమవారం కొండపాక మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి ఆరు నెలలు అవుతుందని, గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కరానికి అధికారులు కృషి చేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో దోమల రాకుండా ఫాగింగ్ చేయాలని సూచించారు. గ్రామాల్లో పెండింగ్ పనులను పూర్తిచేయాలని పీఆర్‌యూ ఏఈ తిరుపతిరెడ్డిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీకి తాళం వేసి కార్మికుల నిరసన

మద్దూరు(ధూళిమిట్ట), జూలై1: పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు సోమవారం ధూళిమిట్ట మండల కేంద్రంలో విధులు బహిష్కరించి, గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ గత 11 నెలల నుంచి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో దశలవారీగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గుజ్జుక రాజు, లక్ష్మి, కనకమ్మ, కనకచంద్రం, ఎల్లయ్య, రాజయ్య, మల్లయ్య, రత్నకళ పాల్గొన్నారు.

ధూళిమిట్ట పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలుపుతున్న కార్మికులు

మెరుగైన అభివృద్ధి సాధించాం

బెజ్జంకి, జూలై 1: మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో ఐదేండ్లలో మెరుగైన అభివృద్ధి సాధించామని ఎంపీపీ లింగాల నిర్మల అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆమె అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం శాఖలవారీగా సమీక్ష చేసి పలు సూచనలు చేశారు. హుస్నాబాద్‌లో తాత్కాలికంగా కొనసాగుతున్న బెజ్జంకి గురుకుల పాఠశాలను మండలంలో నిర్మాణం చేపట్టేందుకు,మండలానికి పూర్తి స్థాయి మండల విద్యాకారిని కేటాయించేందుకు తీర్మానం చేశారు. తోటపల్లి కార్యదర్శి శ్రీనివాస్ ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన్ను ప్రజాప్రతినిధులు, అధికారులు సత్కరించారు.

ఎంపీపీ, ఎంపీటీసీలకు సన్మానం

ఎంపీపీ, ఎంపీటీసీ పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు శాలువలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మప్ప, వైస్ ఎంపీపీ సబిత, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాండువులకు నైవేద్యంగా వరద పాశం

గజ్వేల్, జూలై 1: వరుణదేవుడు కరుణించి వర్షాలు ఎక్కువగా కురువాలని కోరుతూ సోమవారం శివాలయంలో పట్టణవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం వద్ద తయారు చేసిన పాశాన్ని ఎడ్లబండిలో పాండవుల చెరువువద్దకు డప్పుచప్పుళ్లతో తీసుకొచ్చి గజ్వేల్ పాండవుల చెరువులోని నైవేద్యాన్ని (వరద పాశం)పాండవులకు సమర్పించారు. భక్తులు పూజలు చేసి వరుణదేవుడిని వానలు కురువాలని వేడుకున్నారు.

సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

గజ్వేల్, జూలై 1: గ్రామీణ ప్రాంత ప్రజలకు అధికారులు సమన్వయంతో సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, అర్హులకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. సోమవారం ఎంపీపీ సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పరంగా గర్భిణులకు న్యూట్రిషన్ కిట్స్, పుట్టిన బిడ్డకు కేసీఆర్ కిట్లు అందించేలా ఉన్న తస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిలిపేయడం కారణంగా ఎంతో మందికి అన్యాయం జరుగుతుందని, ఏడునెలలుగా దవాఖానల్లో కిట్లు పంపిణీ చేయకపోవడంతో గ్రామీణ ప్రాంతాల వారికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న పథకాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ ఉన్నారని అధికారులు సమన్వయంతో పని చేసి మంచి పేరు తేవాలన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి మనకు కండ్ల ముందు ఉందని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ సహకారంతో గ్రామాలను మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలన్నారు. మరో మూడున్నరేండ్ల పాటు తాను ఎల్లప్పుడూ ప్రజలకు ప్రజాప్రతినిధిగా అందుబాటులో ఉంటానన్నారు. అనంతనం ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎంపీపీ దాసరి అమరావతి ఎంపీటీసీలను శాలువ, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లేశం, ఎంపీడీవో ప్రవీణ్, వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, ఎంపీటీసీలు జ్యోతీస్వామి, రాజేశ్వరి, అశోక్, ఆంజనేయు లు, రాజిరెడ్డి, ఆనందం, గంగాధర్ పా ల్గొన్నారు.

గజ్వేల్‌లో ఎంపీపీ అమరావతి, ఎంపీటీసీలను సన్మానించిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

అనాథ పిల్లలకు అండగా ఉంటాం

ధూళిమిట్టలో పిల్లలకు పెన్నులు, నోట్ పుస్తకాలు అందిస్తున్న చేర్యాల సీఐ శ్రీను

మద్దూరు(ధూళిమిట్ట), జూలై1: ధూళిమిట్ట మండల కేంద్రానికి చెందిన తాడూరి దివ్య-కరుణాకర్ దంపతులు మృతి చెందడంతో వారికి ఇవ్వాల్సిన అప్పులు ఇచ్చి పిల్లలను ఆదుకోవాలని కోరుతూ వారి కుటుంబసభ్యులు గ్రామంలో పలు చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీనిపై నమస్తే తెలంగాణ దినపత్రికలో 'ఆత్మలు శాంతించాలంటే.. అప్పు చెల్లించండి'' అనే కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ మృతుల పిల్లల వద్దకు వెళ్లి భరోసా కల్పించాలని చేర్యాల సీఐ శ్రీనును ఆదేశించారు. దీంతో సీపీ ఆదేశాల మేరకు సోమవారం ధూళిమిట్టను సీఐ సందర్శించి తాడూరి దివ్య-కరుణాకర్ పిల్లలను ఓదార్చారు. పిల్లలకు పెన్నులు-పుస్తకాలు అందజేశారు. అనాథ పిల్లలకు అండగా ఉంటామని చెప్పారు.

పోలీస్ యాక్ట్ అమలు

సిద్దిపేట కలెక్టరేట్, జూలై 1: సిద్దిపేట సీపీ పరిధిలో 2-7-2024 ఉదయం ఆరు గంటల నుంచి 17-7-2024 ఉదయం ఆరు గంటల వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సిద్దిపేట సీపీ అనురాధ తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించాలనుకుంటే ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. సంస్థలు, కార్యాలయాలు మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇంటి నుంచే లంచ్ బాక్సు..

గజ్వేల్, జూలై 1: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొన్నేండ్లుగా ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఎడ్యుకేషన్ హబ్‌లోని గజ్వేల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 400 పైగా మంది విద్యార్థులు ఉన్నారు. మధ్యాహ్న భోజనం వడ్డించే క్యూలో ఎక్కువ మంది విద్యార్థులు ఉంటున్నారు. దీంతో చివరలో ఉన్న విద్యార్థుల లైన్ ఎప్పుడొస్తదో తెలియక ఇంటి వద్ద నుంచే లంచ్‌బాక్సులు తెచ్చుకొని తింటున్నారు. సోమవారం విద్యార్థులంతా కలిసి ఒకేచోట కూర్చొని ఇలా ఇంటి భోజనం చేస్తూ కనిపించారు. ఇప్పటికైనా అధికారులు మధ్యాహ్న భోజనం అందరి విద్యార్థులకు అందేలా ఏర్పాట్లు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇంటి నుంచి తెచ్చుకున్న లంచ్ బాక్సులు తింటున్న విద్యార్థులు

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడాలి

హుస్నాబాద్‌టౌన్, జూలై 1: నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని హుస్నాబాద్ మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని రెండోవార్డులో సోమవారం సఫాయిఅప్నాబీమారి భగావో అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ చెత్తను ఎలా పడితే ఆలా ఇస్తే పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యంసైతం ప్రమాదంలో పడే అవకాశం ఉందనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రతి ఇంటిలో తడిచెత్తను ఎరువు తయారుచేసుకుని పొడిచెత్తను మున్సిపల్‌వాహనాలకు అందించాలని సూచించారు. ప్రతి ఇంటికి చెత్తడబ్బాలను ఉచితంగానే అందజేయడం జరిగిందని, తడి పొడిచెత్తను ఎలా వేరుచేసి ఇవ్వాలనే విషయాన్ని ఆమె వివరించారు. వర్షాకాలంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, లేనిపక్షంలో వ్యాధుల బారిన పడుతామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ బోజు రమాదేవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, హరితహారం సూపర్ వైజర్ జాలిగం శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవి కుమార్, వార్డు అధికారి సాంబరాజు, వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది సాంబయ్య, రాజమణి, శోభ, ఆర్పీ శ్రీలత, అంగన్‌వాడీ కార్యకర్త సరిత, బేసిల్ ఫౌండేషన్‌కు చెందిన నవీన్, మున్సిపల్ సిబ్బంది సారయ్య, ప్రభాకర్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

చెత్తపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఎప్పుడు ?

■ ఎమ్మెల్యే పల్లా అరెస్టు అక్రమం ■ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్

చేర్యాలలో మాట్లాడుతున్న ఎంపీపీ కరుణాకర్

చేర్యాల, జూలై 1 : నిరుద్యోగులకు కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలను ఎప్పుడు భర్తీ చేస్తారని, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అరెస్టు అక్రమమని ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్ అన్నారు.సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడస్తున్నా నిరుద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదన్నారు. జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని, గ్రూపు-1లో అర్హత సాధించిన వారికి మెయిన్స్‌లో 1:100 ప్రకారం అవకాశాలు కల్పించాలన్నారు. గ్రూపు 2, గ్రూపు 3 ఎగ్జామ్స్ వెంటనే చేపట్టాలన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, జీవో నెంబర్ 46ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ప్రతి నిరుద్యోగికి రూ.4వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు.సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి, నాయకులు చుక్కారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యాబోధన పటిష్టంగా అమలు జరగాలి

■ రామంచ ప్రాథమిక పాఠశాల ఆదర్శనీయం ■ జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

రామంచలో విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న జడ్పీ చైర్పర్సన్ రోజా శర్మ

చిన్నకోడూరు, జూలై 1: దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకుని రామంచ పాఠశాలను అభివృద్ధిలో పయనింపజేస్తున్న ఉపాధ్యాయులు అభినందనీయమని జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. సోమవారం చిన్నకోడూరు మండలంలోని రామంచ ప్రాథమిక పాఠశాలలో చక్రపాణి ఆగ్రో ఇండస్ట్రీస్, సిద్దిపేట వారి ఆర్థిక సహాయంతో 13 వేల నోట్ బుక్స్‌ను 135 మంది విద్యార్థులకు అందించారు. సిద్దిపేట లయన్స్ క్లబ్ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, ప్రాథమిక స్థాయి నుంచి విద్యాబోధన పటిష్టంగా అమలు జరిగితే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని కోరారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్‌ను ఆమె ప్రారంభించారు. రామంచ ఉపాధ్యాయులు జడ్పీ చైర్‌పర్సన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మయ్య, ఎంఎన్‌వో తిరుపతి, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మీయాదవరెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ భారతమ్మ, ఉపాధ్యాయులు వైవీ. సురేశ్ కుమార్, సునీత, వాణి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

తాగునీటి బిల్లులు మాఫీచేయాలి

హుస్నాబాద్‌టౌన్, జూలై 1: కూలీనాలీ చేసుకునే మా లాంటి పేదలను ఒక్కసారే ఐదేండ్ల తాగునీటి బిల్లులు కట్టాలని బెదిరిస్తున్నారంటూ మున్సిపల్‌కార్యాలయంలో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక బస్ డిపో వెనుకలోని ఏడోవార్డుకు చెందిన మహిళలు సోమవారం మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. మా వాడల సమస్యలు ఉంటే ఎవరూ పట్టించుకోలేదని ఇప్పుడు నీళ్లకు వేల వేల పైసలు కట్టాలని అంటున్నారని వారు వాపోయారు. మీకు ఐదేండ్ల నుంచి నీళ్లు ఇస్తున్నామని ఏడువేల ఐదువందల రూపాయలు ఇవ్వాలని బెదిరిస్తున్నారని పలువురు మహిళలు నిరసన వ్యక్తం చేశారు. మూడేండ్ల నుంచి మాకు తాగునీళ్లు వస్తున్నాయని పైగా ప్రతి ఇంటికి రూ.30 వేలు వసూలు చేసి తాగునీళ్లు పెట్టుకున్న విషయం అధికారులకు తెలియదా అని వారు ప్రశ్నించారు. కనీసం మాకు తాగునీళ్ల డబ్బులకు సంబంధించి నోటీసులు కూడా ఇవ్వలేదని మిషన్‌భగీరథ నీళ్లకు ఇన్ని సంవత్సరాల నుంచి డబ్బులు ఎందుకు అడగలేదని వారు ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్‌కు సైతం వారు తమ సమస్యను వివరించారు. మిషన్‌భగీరథ డబ్బులు మాఫీచేయడం తన చేతులో లేదని, ప్రస్తుతం ఏడాది డబ్బులు కట్టాలని, దీనిపై సీడీఎంకు లేఖరాస్తామని వారు అనుమతి ఇస్తే మిగతా డబ్బులను మాఫీచేయగలుగుతామని కమిషనర్ మహిళలకు తెలిపారు. మాకు నల్లాబిల్లు పాతది మాఫీచేస్తేనే సంవత్సరం డబ్బులు కడుతామని లేకుంటే కట్టమని వారు తేల్చిచెప్పారు. తమను కార్యాలయం నుంచి వెళ్లిపోవాలని అనడం ఏమిటని, ఇది ప్రజల ఆఫీసు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని వారు అధికారులతీరుపై మండిపడ్డారు. అవసరమైతే మంత్రి, కలెక్టర్ దగ్గరకు పోతామని ఎవరికీ భయపడేదిలేదని మహిళలు హెచ్చరించారు.

ఘనంగా డాక్టర్స్ డే

సిద్దిపేటలో డీఎంహెచ్‌వో శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న టీఎన్జీవో నాయకులు

చేర్యాలలో వైద్యులను సన్మానిస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ తదితరులు

చేర్యాల, జూలై 1 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో డాక్టర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు వీరబత్తిని సత్యనారాయణ, ఫాజిల్‌ను సన్మానించారు.కార్యక్రమంలో వైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి తడ్క లింగమూర్తి, బీఆర్ఎస్ నాయకుడు కొండయ్య, ట్రేడర్స్ అండ్ రైస్‌మిల్లర్స్ ప్రతినిధులు పెద్ది రమేశ్, యంసాని లక్ష్మణ్ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, జూలై 1: గజ్వేల్ జిల్లా దవాఖానలో వైద్యులు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. వైద్యరంగంలో రోగులకు అందిస్తున్న సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో..

సిద్దిపేట, జూలై 1: ప్రభుత్వ మెడికల్ కళాశాలలో దవాఖాన సూపరింటెండెంట్ కిశోర్‌కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. సూపరింటెండెంట్ కిశోర్‌కుమార్, గైనకాలజీ విభాగ హెచ్‌వోడీ శోభను వైద్యులు సన్మానించారు. డాక్టర్లు అపర్ణ, పరంజ్యోతి, అరుణచందర్, క్రాంతికుమార్, లక్ష్మి, రాజు, సదానందం, అనుపమ, సురేశ్‌బాబు, వేణు పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

సిద్దిపేట టౌన్, జూలై 1 : సిద్దిపేట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్, చార్టర్ అకౌంటెంట్స్ డేను నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక వైశ్యభవన్‌లో వైద్యులు, చార్టర్ అకౌంటెంట్స్‌ను సత్కరించారు.కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు మర్యాల వాణి, క్లబ్ బాధ్యులు శ్రీనివాస్,రీజియన్ చైర్మన్ మంకాల శ్రీనివాస్, వీరేశం పాల్గొన్నారు.

డాక్టర్లకు సన్మానం

కొండపాక(కుకునూరుపల్లి), జూలై 1 : కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లను ఉమ్మడి కొండపాక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు ఉప్పల రాజు, సెక్రటరీ వేముల శివప్రసాద్, కోశాధికారి కాపర్తి రాజ్‌కుమార్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

దుబ్బాకలో ..

దుబ్బాక,జూలై 1: దుబ్బాక వంద పడకల దవాఖానలో కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ హేమరాజ్, వైద్యులు జ్యోతి, సాయిరామ్, రంజిత్ , ముకేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య వృత్తి పవిత్రమైనది

సిద్దిపేట, జూలై 1: వైద్య వృత్తి పవిత్రమైనదని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ అన్నారు. సోమవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఫోరం అధ్యక్షుడు సుతారి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన డాక్టర్స్ డే జరిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్, వైద్యులు కాశీనాథ్, విజయరాణి, శ్రీదేవి, రజినీతో పాటు, వైద్యులను సన్మానించారు. టీఎన్జీవో జిల్లా కార్యదర్శి కోమండ్ల విక్రంరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో కాశీనాథ్, కేజీవో నాయకులు సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నరేశ్, నగేశ్, శ్రీకాంత్, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలని ఆమరణ దీక్ష

హుస్నాబాద్‌రూరల్, జూలై 1: భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట మండలంలోని పోతారం(ఎస్), భల్లూనాయక్‌తండాకు చెందిన 10 మంది బాధితులు ఆమరణ దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోతారం(ఎస్) గ్రామ శివారులోని 249/ఏ సర్వేనంబర్‌లోని ఎకరం 10గుంటలు, 267 సర్వేనంబర్‌లోని రెండు ఎకరాలు భూమిని గత 50 ఏండ్లుగా అనుభవిస్తున్నామని, దీనికి సంబంధించిన పట్టాలు ఇవ్వాలని అధికారుల చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా స్పందించడం లేదన్నారు. ధరణి వెబ్‌సైట్‌లో సాంకేతిక లోపం ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు కాకపోవడంతో అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టాపుస్తకాలు ఇప్పించాలని వారు కోరారు.

దీక్ష కరపత్రం ఆవిష్కరణ

సి